# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు






సంపుటి : 01 | సంచిక : 276 | వరంగల్ | గురువారం, 06 ఆగస్టు 2026 | పేజీలు : 02


# ప్రత్యామ్నాయ పంటలతో అధిక ఆదాయం

- పంటల వైవిధ్యీకరణే రైతుల ఆదాయానికి మార్గం
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**దేవరుప్పల, పాలకుర్తి వాణి :**

ఎల్‌నీనో వాతావరణ పరిస్థితులు, భూగర్భ జలాల పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని రైతులు అధిక నీరు అవసరమయ్యే వరి సాగుకు వెళ్లకుండా, తక్కువ నీటితో అధిక లాభాలు అందించే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా రైతులకు సూచించారు. బుధవారం దేవరుప్పుల మండలం నీర్మాల గ్రామానికి చెందిన ప్రగతిశీల రైతు నరేందర్ రెడ్డి వ్యవసాయ క్షేత్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. రైతు సాగు చేస్తున్న మల్బరీ (Mulberry) పంట, పట్టు పురుగుల పెంపకం, ఆయిల్ పామ్, మునగ (Moringa) పంటలను పరిశీలించి, సాగు విధానాలు, నీటి వినియోగం, మార్కెట్ అవకాశాల గురించి రైతుతో మాట్లాడారు. రైతు నరేందర్ రెడ్డిని పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. మల్బరీ మొక్కలను ఎంత దూరంలో నాటారు? అని అడుగగా, మొక్కకు మొక్కకు ఐదు అడుగుల దూరంలో



నాటామని రైతు తెలిపారు. డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటు చేశారా? అని ప్రశ్నించగా, డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటు చేసి, ప్రభుత్వం నుంచి సబ్సిడీ కూడా పొందామని రైతు కలెక్టర్ కు వివరించారు. డీఏఓ అంబికా సోని, ఎంఏఓ మనోహిత్, ఏఈఓ సాయి కిరణ్, గ్రామ సర్పంచ్ సంధ్యారాణి, ఇతర సంబంధిత అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## బడి, అంగన్వాడి కేంద్రం కలెక్టర్ సందర్శన

**దేవరుప్పల:** జనగామ జిల్లా దేవరుప్పుల మండలం నీర్మాలలో ప్రాథమిక పాఠశాలను, అదే ప్రాంగణంలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా సందర్శించి, తనిఖీ నిర్వహించారు. ప్రాథమిక పాఠశాలలోని 2వ తరగతి విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు.






WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



# చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశశ్వినిరెడ్డి



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మామిడాల యశస్విన్ రెడ్డి చేతుల మీదగా దువ్వ తండా గ్రామ సర్పంచ్ యాకోబు సమక్షంలో ఎమ్మెల్యే 6,00,000 చెక్కును ప్రెసిడెంట్ కాపీని అడ్వకేట్ గా అనిల్ కుమార్ స్టేషన్ఘన్పూర్ లీగల్ సెల్ కన్వీనర్ ఎమ్మెల్యే కి అందజేశారు. దీనికి ఎమ్మెల్యే అడ్వకేట్ ని అభినందించారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి కాంగ్రెస్ నాయకులు జనగాం డిసిసి ఎక్విట్ నెంబర్ చేపూరి ప్రభాకర్, ఆకుల శ్రీకాంత్ బీసీ ఇంటలెక్షన్ జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## వల్మిడి దేవస్థానం ఈవోగా వెంకట్ రెడ్డి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగాం జిల్లా పాలకుర్తి మండలం వల్మిడి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఈవో వెంకట్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ని కలిశారు. అనంతరం ఎమ్మెల్యే దేవస్థానం ఈవో వెంకట్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపా రు. ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన, ఆలయ నిర్వహణలో పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వం తరఫున ఆలయ అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం వెంకట్ రెడ్డి ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అభివృద్ధి కోసం స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, భక్తుల సహకారంతో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తానని తెలిపారు.

## 7, 8న పాలకుర్తిలో సీపీఐ ఎం ఎల్ లిబరేషన్ రాష్ట్ర కమిటీ సమావేశం



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కమిటీ సమావేశాలు ఈనెల 7 8 తేదీలలో జనగామ జిల్లా పాలకుర్తి పట్టణ కేంద్రంలో నిర్వహించనున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు జనగాం జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య తెలిపారు.పాలకుర్తి లో జరిగిన జిల్లా కమిటీ సమావేశం పార్టీ మండల కార్యదర్శి కనకటిక లింగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సాంబయ్య మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశాలలో రాష్ట్రంలో దేశంలో జరుగుతున్న సమస్యలను పాలకవర్గాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విద్యార్థి యువజన వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యవంతం చేసేందుకు రాష్ట్ర కమిటీ సమావేశాలలో చర్చించి కార్యక్రమాలను రూపొందించెందుకు దోహద పడుతాయని అయన తెలిపారు. ఈ సమావేశాలకు పార్టీ పోలీసులు సభ్యులు శంకర్, కేంద్ర కమిటీ సభ్యులు మూర్తి, మామిళ్ళ రమేష్‌రాజా లతోపాటు తెలంగాణలోని వివిధ జిల్లాల పార్టీ జిల్లా కార్యదర్శులు రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జీడి సోమయ్య. తూర్పాటి సారయ్య. గాయాల బాబు. గ్యార రాజు. పెద్ది రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ విద్యార్థులకు వరం నవోదయం



**పాలకుర్తి వాణి, సిద్దిపేట :** గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి ఏర్పడిన విద్యాసంస్థలే నవోదయ విద్యాలయాలని సాహితీవేత్త డాక్టర్ శంకరమంచి శ్యాంప్రసాద్ అన్నారు. బుధవారం సిద్దిపేట జిల్లా వర్గల్ నవోదయ విద్యాలయాలో వైస్ ప్రిన్సిపల్ మోహన్ రాథోడ్ అధ్యక్షతన జరిగిన స్థాపన దినోత్సవం లో ఆయన అతిథి ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా శంకరమంచి శ్యాంప్రసాద్ మాట్లాడుతూ నవోదయ విద్యార్థులు విద్యా క్రీడ శాస్త్ర సాంకేతిక రంగాలలో రాణించి ఈనాడు వివిధ హోదాలలో స్థిరపడి సమాజానికి సేవలు అందిస్తున్నారని ఆయన కొనియాడారు. విద్యార్థులు మాతృభూమి,మాతృ భాష, కన్న తల్లిదండ్రులను, చుట్టూ ఉన్న సమాజాన్ని మరువరాదని చెబుతూ తెలుగు సాహిత్య రంగంలో మెదక్ జిల్లా కవి పండితులు పోషించిన పాత్రను వివరించారు. మల్లి నాథ సూరి కాళిదాసు కావ్యాలకు వ్యాఖ్యానం రాస్తే వేముగంటి నరసింహాచార్యులు పద్య కావ్యాలు రాశారన్నారు. ముఖ్యంగా అవధాన విద్యకు గుమ్మన్నగారి వంశీయులు విశేష సేవ చేశారని చెప్పారు. బందారం నివాసి నందిని సిద్ధారెడ్డి తను రచించిన అనిమేష కావ్యానికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డును పొందడం తెలంగాణ వాసులకు గర్వనీయమన్నారు. తెలుగు మానసికోల్లాసానికి అవధానాల్లోని పలు దత్తపదులను, సమస్య పూర ణలను సభారంజకంగా వివరించారు. ఈ సందర్భంగా వర్గల్ నవోదయలో అద్భుత ప్రసంగం చేసిన డాక్టర్ శంకరమంచి శ్యాంప్రసాద్ ను, విద్యాలయ వైస్ ప్రిన్సిపాల్ మోహన్ రాథోడ్, ప్రముఖ వైద్యులు సాయినాథరెడ్డి, తెలుగు అధ్యాపకులు విజయ్ కుమార్ లు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ అధ్యాపకులు ఏ. సురేందర్, ఆంజనేయులు, శేషు, పద్మజ, అమ్మని తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు




**పాలకుర్తి, పాలకుర్తి వాణి :** జనగాం జిల్లా పాలకుర్తి మండలం లోని పెద్దతండ(K) అంగన్వాడి కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. పాఠశాల HM అధ్యక్షత వహించగా ముఖ్య అతిధిగా CHO రమణమ్మ, mphs వేణు హాజరై బాలింతల తల్లులకు అవగాహన కల్పించారు. నిత్యం పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలన్నారు. మంచి ఆహారంతోనే పిల్లలకు పౌష్టికాహారం పాల రూపంలో అందుతుందన్నారు. అంగన్వాడీ టీచర్ సరోజన, ఆయా అమ్మి, ఆశా కార్యకర్త జ్యోతి, సిస్టర్ లత, శేషు, స్వాతి పాల్గొన్నారు. శేషు మాట్లాడుతూ తల్లులు ఆరోగ్యం గా ఉంటేనే ఇల్లు ఆరోగ్యం గా సమాజం ఆరోగ్యం గా ఉంటుందన్నారు.

## పోలీస్ అసోసియేషన్ ఎన్నికల్లో నరేష్ విజయం



**పాలకుర్తి టౌన్, పాలకుర్తి వాణి :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ అసోసియేషన్ పాలకుర్తి సర్కిల్ ఎన్నికల్లో కానిస్టేబుల్ బొజ్జా నరేష్ విజయం సాధించారు. CP శ్వేత ఆదేశాల మేరకు పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల పోలీస్ స్టేషన్లలో పాలకుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ జానకిరామ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల్లో ముగ్గురు సిబ్బంది బరిలో నిలవగా అత్యధిక మెజార్టీతో పాలకుర్తి కానిస్టేబుల్ బొజ్జా నరేష్ గెలుపొందారు. ఉన్నతాధికారులు అధికారులు అభినందించారు. పాలకుర్తి సబ్ ఇన్స్పెక్టర్ దూలం పవన్ కుమార్, దేవరుప్పుల సబ్ ఇన్స్పెక్టర్ సృజన్ కుమార్, కొడకండ్ల సబ్ ఇన్స్పెక్టర్ చింతరాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆగమ సాంప్రదాయాలు మార్చడం సరికాదు

**పాలకుర్తి, పాలకుర్తి వాణి :** దేవస్థానాలలో ఆచరించే ఆగమ సాంప్రదాయాలను ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు మారిస్తే దేవస్థానాలు తమ ఉనికిని కోల్పోయే ప్రమాదముందని తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగు నవీన్ కుమార్ శర్మ, భాగ్యనగర అర్చక పురోహిత సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు ఉప్పల గిరిప్రసాద్ శర్మ అన్నారు. బుధవారం పాలకుర్తిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో ప్రఖ్యాతి గాంచిన, హరిహరుల పుణ్యక్షేత్రంగా విలసిల్లుతున్న, స్వయంభూ శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో ఆలయం ఉద్భవించిన నాటి నుండి నేటి వరకు ఆలయంలో నిత్యం జరిగే నిత్యపూజలు, బ్రహ్మోత్సవాలు, శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణం, దేవతా ప్రతిష్టలు వైదిక స్మార్త ఆగమ సాంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నారన్నారు. ఇటీవల దేవస్థానానికి చెందిన కొంతమంది వ్యక్తులు అధికారులతో కుమ్మక్కయ్ తమ స్వార్థ ప్రయోజనాల కోరకు తరతరాలుగా దేవస్థానంలో ఆచరిస్తున్న వైదిక స్మార్త ఆగమ సాంప్రదాయాన్ని కాదని శైవాగమ సాంప్రదాయంగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నార న్నారు. ఒకే గుట్టపై శివ కేశవులు ఉండటం వల్ల పూర్వం నుంచి వైదిక స్మార్త ఆగమ సాంప్రదాయాన్ని ఆచరిస్తున్నారన్నారు.తరతరాలుగా ఆలయంలో కొనసాగుతున్న సాంప్రదాయాలను మార్చాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. ఈవో భాగం లక్ష్మీ ప్రసన్నకు వినతిపత్రం అందజేశారు. బట్టార్ రామాచార్యులు, కాటూరి కృష్ణమాచార్యులు, భాస్కరవజ్జుల వేణుశర్మ, భాస్కరవజ్జుల ఆదిత్యశర్మ, పాలకుర్తి ప్రసాద్ రావు, తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341